1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com

అదుపుతప్పి పడిపోయిన విద్యార్థి

నవతెలంగాణ-కెరమెరి

పదో తరగతి విద్యార్థి ద్విచక్ర వాహనం పైనుండి అదుపుతప్పి పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..బారేమోడీ గ్రామానికి చెందిన వాడై అజయ్(16) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 18న నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ఉండడంతో శుక్రవారం హాల్ టికెట్ తీసుకున్నాడు. అనంతరం ద్విచక్ర వాహనంపై సుల్తాన్ కూడా వైపు వెళ్లాడు. అదుపుతప్పి పడిపోయాడు. అదే సమయంలో అటువైపు వెళ్తున్న ఎంపీపీ మోతిరాం, సాంగ్వి సర్పంచ్ జగన్నాథరావ్ క్షతగాత్రున్ని గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు లేకపోవడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. తీవ్ర గాయాలపాలైన విద్యార్థిని ఆసుపత్రికి తరలించి దాతృత్వం చాటుకున్న ఎంపీపీ, సాంగ్వి మాజీ సర్పంచ్‌ను పలువురు అభినందించారు.

పల్సి(కె)లో పశు వైద్య శిబిరం

తలమడుగు : మండలంలోని పల్సి(కె) గ్రామంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం, పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నికర ప్రాజెక్టులో భాగంగా మండలంలోని పల్సి(కె), సకినాపూర్, లచ్చంపూర్ గ్రామాలను దత్తత తీసుకున్నామన్నారు. నీటి వసతి గల రైతులకు రబీ పంటలకు నువ్వులు, జొన్న విత్తనాలు ఉచితంగా ఇచ్చామన్నారు. ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమములో శాస్త్రవేత్తలు డాక్టర్ చరణ్, మోహన్‌దాస్, ప్రసూన, పశువైద్యాధికారి దూద్‌రాం, పశు వైద్య సిబ్బంది స్వామీ, సౌమ్య విజయ్, సుదర్శన్, గోపాల మిత్రలు గంగన్న, జంగు, ఆశన్న పాల్గొన్నారు.



బడుల సంరక్షణ..అతివల పర్యవేక్షణ..!

- కొత్తగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఎన్నిక
- ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు బాధ్యత అప్పగించిన ప్రభుత్వం
- మరమ్మతులు.. సౌకర్యాల కల్పనలో భాగస్వామ్యం
- నూతన కమిటీలు ఏర్పాటుచేయాలని ఆదేశాలు

సర్కారు బడులను ఇక నుంచి మహిళలు పర్యవేక్షించనున్నారు. వీరిని భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది వరకు ఉన్న పాఠశాల యాజమాన్య కమిటీలు(ఎస్ఎంసీ)లను రద్దు చేసిన ప్రభుత్వం..తాజాగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ(ఏఏపీసీ)ల ఏర్పాటుచేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ కమిటీలో గ్రామ స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనతో పాటు మరమ్మతులు చేయించడం.. ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వంటి బాధ్యతలను ప్రభుత్వం అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. బడుల్లో పర్యవేక్షణ పెంచడంతో పాటు మహిళా సంఘాలు సైతం బలోపేతం అయ్యేందుకు ఈ నియామకం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇక నుంచి సర్కారు బడుల్లో ప్రతి పనిని వీరే పర్యవేక్షించనున్న నేపథ్యంలో నూతన కమిటీలు ఏర్పాటుచేసేందుకు విద్యాశాఖ అధికారులు సమాయత్తమవుతున్నారు.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 477 వరకు ఉండగా ప్రాథమికోన్నత పాఠశాలలు 100, ఉన్నత పాఠశాలలు 105వరకు ఉన్నాయి. పాఠశాలల్లో ఇది వరకు పాఠశాల యాజమాన్య కమిటీలు ఉండేవి. వీటి ఆధ్వర్యంలోనే బడుల్లో సదుపాయాలు వంటివి కల్పించేవారు. ఈ కమిటీల పదవీ కాలం ఈ ఏడాది జనవరి 31వ తేదీతో ముగిసిపోవడంతో కమిటీల నియామకాలకు కొత్తగా నోటిఫికేషన్ జారీ అయింది. కానీ ప్రభుత్వం దీనిని రద్దు చేసి ఎన్నికల నిర్వహణకు స్వస్తి పలికింది. ఎస్ఎంసీ కమిటీలను పూర్తిగా రద్దు చేసి కొత్తగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం నూతన కమిటీలో గ్రామానికి చెందిన ఎస్‌హెచ్‌జీ గ్రూపు లీడర్ ఈ కమిటీకి ఛైర్మెన్‌గా.. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఒక్కో తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులు ఉంటారు.ఇలా ఛైర్మెన్, కన్వీనర్‌తో పాటు మరో 30మంది సభ్యులు ఈ కమిటీలో ఉండనున్నారు. సభ్యుల్లో తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ మహిళలకు స్థానం కల్పించాల్సి ఉంటుంది. ఈ కమిటీకి ప్రభుత్వం రెండేండ్ల పదవీకాలంగా నిర్ణయించింది.

పర్యవేక్షణ వీరి బాధ్యతే..!

పాఠశాల పర్యవేక్షణ అంతా ఈ కమిటీ బాధ్యత వహిస్తుంది. పాఠశాలల్లో అవసరమైన మేజర్, మైనర్ రిపేర్లు సైతం ఈ సంఘాల ద్వారానే చేయించనున్నారు. వీటితోపాటు మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించడం, పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులు ఉన్నారా లేదా అని చూడటంతో పాటు రోజువారీ పారిశుద్ధ నిర్వహణ సక్రమంగా చేస్తున్నారా అనే విషయమై పరిశీలించనున్నారు. వీటితో పాటు విద్యార్థుల అటెండెన్స్‌తో పాటు బడిలో పిల్లలను చేర్పించడం వంటి పనులు సైతం వీరికే ప్రభుత్వం అప్పగించింది. పాఠశాల హెచ్‌ఎంతో సమన్వయం చేసుకుంటూ ఆ బడి నిర్వహణలో సహకారం అందించాల్సి ఉంటుంది. వీటితో పాటు పాఠశాలకు అవసరమైన మౌళిక సదుపాయాలు..సౌకర్యాలపైరా ఆరా తీయనున్నారు. సర్కారు బడుల పర్యవేక్షణలో పిల్లల తల్లులను భాగస్వామ్యం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కమిటీలను ఒకటిరెండు రోజుల్లో ఏర్పాటుచేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి నిబంధనలు ప్రభుత్వం విడుదల చేసింది.



పభుత్వ నిర్ణయం మంచి పరిణామమే : ఎ.వెంకట్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



సర్కారు బడుల్లో ఎస్ఎంసీ కమిటీలను రద్దు చేసి వీటి స్థానంలో స్వయం సహాయక సంఘాలతో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం మంచి పరిణామమే. బడుల పర్యవేక్షణలో విద్యార్థుల తల్లుల భాగస్వామ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.

నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం : టి.ప్రణీత, జిల్లా విద్యాశాఖాధికారి, ఆదిలాబాద్



ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో కొత్తగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటుచేస్తున్నాం. ఈ కమిటీల్లో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో మౌళిక సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యవేక్షణ బాధ్యత ఈ కమిటీలకే ప్రభుత్వం అప్పగించింది. వీటిని త్వరగా ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటాం.

ఆదర్శంగా మహిళలు : జోగు రామన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని తాలూకా మున్నూరుకాపు సంఘ భవనంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురిని శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు ప్రదానం చేశారు. మాజీ మంత్రిని సైతం శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమదైన గుర్తింపు సాధించాలన్నారు. సంఘ చైతన్యం కోసం మహిళలు ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని కొనియారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే బతుకమ్మ సంబరాలు, వినాయక నవరాత్రి వేడుకలు, దసరా నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడంలో మహిళా సభ్యుల కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ మనో ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కాళ్ల విఠల్, కౌన్సిలర్ సంద నర్సింగ్, మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రభ, సంధ్య పాల్గొన్నారు.

పరిపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం ముఖ్యం



నవతెలంగాణ-తాంసి

గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల పరిపూర్ణ ఆరోగ్యానికి పోషక ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడి సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా గర్భిణులు, బాలింతలు, అంగన్వాడి సిబ్బందితో పోషకాహారం ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ్ అభియాన్ కార్యక్రమాలు ఈ నెల 22 వరకు కొనసాగుతాయన్నారు. గర్భిణీలు, చిన్నపిల్లలు తప్పకుండా గుడ్లు, ఆకుకూరలు తినాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో అందించే ప్రతి ఆహారాన్ని తినాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విఠాబాయి, భాగీర్థ, విజయలక్ష్మి, సరిత, మంగళ, వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

డబ్బులు కాజేతపై పోస్టల్ అధికారి విచారణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని తపాలా శాఖ అధికారి డబ్బులు కాజేసిన విషయం తెలిసిందే. శుక్రవారం ఈ విషయంపై విచారణ జరిపేందుకు ఆ శాఖ అధికారి భాస్కర్ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. రైతులు ఈ విషయాన్ని విచారణ అధికారి భాస్కర్‌కు రాతపూర్వకంగా ఇచ్చారు. రైతులు పోస్టల్ కార్యాలయానికి చేరుకొని అధికారులను లోనికి వెళ్లనివ్వకుండా గేట్లకు తాళం వేశారు. విచారణ అధికారి ఇదే విషయమై రైతులతో కలిసి వన్‌టౌన్ సీఐ సత్యనారాయణకు వివరించారు. రైతులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామనీ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ తాము విక్రయించిన పంటల డబ్బులు పోస్టు బ్యాంక్‌లో జమ అయ్యాయని తెలిపారు. నెల రోజులుగా బ్రాంచ్ మేనేజర్ రేపుమాపు అంటు తిప్పుకున్నారని ఆరోపించారు. రైతుల నుండి సుమారు రూ.2కోట్ల వరకు నగదు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నట్లు ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ - రెబ్బెన

మంత్రి సీతక్క, కాంగ్రెస్ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కోఆప్షన్ సభ్యులు ఎంఎ జాకీర్‌హుస్మానీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తన అనుచర వర్గంతో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణలో కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరుతున్నామని జాకీర్ హుస్మానీ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లావుడ్య రమేష్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు ఎం సుదర్శన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దుర్గం దేవాజీ, రెబ్బెన టౌన్ అధ్యక్షుడు వనమాల మురళీ, మండల నాయకులు చిరంజీవిగౌడ్, రాజేష్, అశోక్, ఇమ్రుద్ అలీ, డి వెంకటేశ్, సురేష్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం ఐటీఐ కళాశాలలో ఇజ్రాయిలో ఐరన్ బెండింగ్, సెరామిక్ టైల్, ఫ్రేమ్ వర్క్, షట్లరింగ్ కార్పెంటర్, ప్లాస్టరింగ్ విభాగాల్లో ఉద్యోగాలు కల్పించేలా అభ్యర్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆసక్తి గల వారి పేర్లను నమో చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు కన్‌స్ట్రక్షన్, ఇతర రంగాల్లో ఉపాధి కల్పించడం జరుగుతుందని టాంకాం ప్రతినిధి వంశీకృష్ణ తెలిపారు. ఏప్రిల్ 1న ఇజ్రాయిల్ నుంచి కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ వస్తున్నారన్నారు. వారి సమక్షంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి వీసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజాత, ప్లెస్మెంట్ అధికారి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రోడ్డ, టాంకాం ప్రతినిధి సాయికృష్ణ పాల్గొన్నారు.

యాంత్రీకరణకు కంపెనీ ప్రోత్సాహం



నవతెలంగాణ-పెంబి

రైతులు సంఘటితమై సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా అద్భుతమైన ఫలాలను అందిపుచ్చుకోవచ్చని భారతీయ రైతుల ఎరువుల సహకార సంస్థ ఇఫ్కో తెలంగాణ స్టేట్ మేనేజర్ కృపా శంకర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ట్రైబల్ యఫ్‌పిఓ, వ్యవసాయ శాఖల సమన్వయంతో మొక్కజొన్న పంటపై మండల స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కృపాశంకర్ మాట్లాడుతూ 600 మంది గిరిజన రైతులు ఒక్కటై కోటిన్నర రూపాయల టర్నోవర్ గల ఒక యఫ్‌పిఓగా ఏర్పడటం చాలా సంతోషకరమని, వీరి అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలనే సదుద్దేశంతో ఇఫ్కో తరపున సుమారు రూ.15 లక్షల విలువ చేసే అగ్రికల్చర్ స్ప్రే డ్రోన్, ఎలెక్ట్రిక్ ఆటో, అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ యువతకు వ్యవసాయ యాంత్రీకరణ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో జిల్లాలో నలుగురు యువకులకు ఒక్కొక్కరికి రూ.15లక్షల విలువ చేసే అగ్రికల్చర్ స్ప్రే డ్రోన్‌లను, ఎలక్ట్రిక్ వాహనాలను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజ్‌కుమార్, గంగాజల, కంపెనీ జిల్లా మేనేజర్ బాలవికాస్, ట్రైబల్ యఫ్‌పిఓ అధ్యక్షులు టీకాజీ, సిఆర్‌డి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కుమారునిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణానికి గురువారం వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నాయకుల పట్ల మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కుమారుడు వంశీ దౌర్జన్యంగా ప్రవర్తించాడని శుక్రవారం ఆ సంఘం నాయకులు రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెడం టికానంద్, గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ కాగజ్‌నగర్‌లోని ఒక ఫంక్షన్ హాలులో ఉన్న మంత్రి సీతక్కను కలిసేందుకు వెళ్లిన తమ నాయకులను మాజీ ఎమ్మెల్యే కుమారుడు వంశీ దుర్భాషలాడాడని, 'ఇక్కడ ఉంటే మీ తాట తీస్తా' అంటూ బెదిరింపులకు గురి చేశాడని అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తమ నాయకులు పురుషోత్తం, సతీష్‌కు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుర్గం రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం, దుర్గం నిఖిల్, సహాయ కార్యదర్శి ఆత్మకూరి సతీష్ పాల్గొన్నారు.

డాక్టర్ రావడం లేదని ఆదివాసుల రాస్తారోకో



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

పీహెచ్‌సీ వైద్యుడు ప్రతాప్ నాయక్ రోగులకు అందుబాటులో ఉండటం లేదని ఆదివాసులు పీహెచ్‌సీ వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిడాం భీంరావ్ మాట్లాడుతూ పిట్ట బొంగరం పీహెచ్‌సీ వైద్యుడు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ రోజూ విధులకు రావడం లేదన్నారు. ఇచ్చోడలో ప్రైవేటు ప్రాక్టీసు చేస్తున్నాడని పేర్కొన్నారు. ప్రతి రోజూ పీహెచ్‌సీ పరిసర ప్రాంత ప్రజలు డాక్టరు కోసం పడి గాపులు కాస్తున్నారని, చివరకు ఆయన రాకపోవడంతో వెనుదిరిగి పోతున్నారన్నారు. గ్రామస్థులు డాక్టర్‌కు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ప్రవీణ్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్థుల సమస్యలను విన్నాడు. డాక్టర్‌పై విచారణ చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. రాస్తారోకోలో గ్రామస్థులు ఆనంద్‌రావ్, మాజీ సర్పంచ్ వెట్టి జాకు, వెట్టి రాజేశ్వర్, పైకు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కకు విద్యుత్ ఉద్యోగులు వినతిపత్రం అందించారు. తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (327) ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఈ వినతిపత్రం అందించారు. విద్యుత్ ఉద్యోగులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపచేయాలని, ఎన్‌పీడీసీఎల్ కంపెనీలో ఉన్న అన్‌మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్‌లుగా గుర్తించాలని, విద్యుత్ సంస్థల్లో మిగిలిపోయిన 6,500 మంది అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలను ఇప్పించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎమ్మాజి సతీష్‌కుమార్‌తో పాటు ఎస్ చంద్రశేఖర్, కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల కో ఆర్డినేటర్‌గా ఆనంద్‌రావ్

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



జిల్లా కాంగ్రెస్ దివాసీ ఛైర్మన్ సెడ్మకి ఆనంద్‌రావ్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల కో ఆర్డినేటర్‌గా నియమితులయ్యాడు. తనకు బాధ్యతలు అప్పగించిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్‌కు ఆనంద్‌రావ్ ధన్యవాదాలు తెలిపాడు. పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నాడు.

పౌరసత్వ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పౌరసత్వ సవరణ చట్టం - 2019 అమలుకు నోటిఫికేషన్ జారీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సెంట్రల్ కమిటీ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) జిల్లా అధ్యక్షులు గోగర్ల తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ చట్ట సవరణ పట్ల దేశ ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉన్నా కేంద్రం పట్టించుకోకుండా నోటిఫికేషన్ జారీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. దేశ ప్రజల ప్రయోజనాలతో పాటు రాజ్యాంగ ప్రయోజనాలకు ముప్పు కలిగించే సీఏఏను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అన్ని కార్మికసంఘాలు ఏకతాటిపై వచ్చి పోరాటాన్ని రూపొందించాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com

మంచి పౌష్టికాహారం తీసుకోవాలి



నవతెలంగాణ-నార్నూర్

గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వందన సూచించారు. శుక్రవారం మండలంలోని గుంజాల గ్రామపంచాయతీలో పోషణ పక్షంలో భాగంగా చిన్నారులకు అన్న ప్రసన గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం రోజు వారి అందించే పాలు, గుడ్లతో పాటు పండ్లు, కూరగాయలు, మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కైలాస్, అంగన్‌వాడీ టీచర్‌లు జైశీలా, రేఖ, లక్ష్మి, పంచపూల, సుజాత, శ్యామక ఉన్నారు.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐకి సన్మానం

నవతెలంగాణ-ఉట్నూర్

నూతనంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఉట్నూర్ డివిజన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మొగిలిని ఆదిలాబాద్ జిల్లా సేవాలాల్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్. సీఐ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఉత్తం రాథోడ్, డా.నారాయణ్, పంచాయతీ రాజ్ ఏఈ ధర్మేందర్ ఆడే ఉన్నారు.



గెలిస్తే ఢిల్లీకి..లేదంటే అసెంబ్లీలోనే..!

- ఎంపీ టికెట్ పరిశీలనలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేరు

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీలో దింపాలని యోచిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను వెడ్మ బొజ్జు ఓడించి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో ఇతర పార్టీలకు అవకాశం ఇవ్వకూడదన్న ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు పావులు కదుపుతున్నట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ ఉండే పరిస్థితి కనిపిస్తోంది. మొన్నటి వరకు బీఆర్ఎస్‌లో ఉన్న గోడం నగేష్ ఇటీవల బీజేపీలో చేరడంతో ఆయనకు టికెట్ ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ అధిష్టానం సైతం ఆదివాసీ సామాజిక వర్గం నుంచే బలమైన అభ్యర్థి కోసం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. సరైన అభ్యర్థి దొరకనట్లయితే ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును బరిలో దించాలన్న ప్రణాళికతో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.

గెలిస్తే పార్లమెంట్‌కు.. ఓడితే ఎమ్మెల్యేగానే..

వెడ్మ బొజ్జుకు ఎంపీ టికెట్ కేటాయించే క్రమంలో ఆయన గెలిస్తే పార్లమెంట్‌కు వెళ్లే అవకాశం కలుగుతుంది. ఒక వేళ ఓడితే ఖానాపూర్ ఎమ్మెల్యేగానే కొనసాగే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఆదిలాబాద్ ఎంపీ టికెట్ కోసం ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కొత్తగా పార్టీలో చేరిన ఆమె పట్ల కార్యకర్తల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యేగా పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆమె ఎవరినీ ఖాతరు చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఆమెకు టికెట్ నిరాకరించడంతో ఆమెతో పాటు, ఆమె భర్త శ్యాంనాయక్ కాంగ్రెస్‌లో చేరారు.

శ్యాంనాయక్ పట్టుబట్టి ఆసిఫాబాద్ నుంచి టికెట్ తెచ్చుకొని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. కాంగ్రెస్ హవాలోనూ ఆయన ఇరవై వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఈ క్రమంలోనే ఆమెకు ఎంపీ టికెట్ ఇచ్చే విషయంలో పార్టీ అధిష్టానం ఆచీతూచి వ్యవహరిస్తున్నట్టు సమాచారం. ఆమె మాత్రం టికెట్ తనకే వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. అయితే ఇచ్చోడకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఆత్రం భాస్కర్ పేరు తెరపైకి వస్తోంది. పార్టీ అధిష్టానం సైతం ఆయన పట్ల సానుకూల వైఖరితో ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో అభ్యర్థుల గెలుపు ఓటమిలో ఆదివాసుల ఓట్లే కీలకం. లంబాడ సామాజికవర్గం అటు ఇటుగా ఉన్నా, ఆదివాసులు మాత్రం తమ ఓటు చీలకుండా ఏకతాటిపై ఉంటారనే ప్రచారం ఉంది. ఇతర సామాజిక వర్గాలు సైతం ఆదివాసీ అభ్యర్థి పట్లనే సానుకూలంగా ఉంటారనేది ఆయా పార్టీల నమ్మకం. ఈ క్రమంలో కాంగ్రెస్ అధిష్టానం ఆదివాసీ అభ్యర్థి వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. తప్పని పరిస్థితిలో మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్‌కు అవకాశం దక్కనుందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.



పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



నవతెలంగాణ-ఉట్నూర్

పశు వ్యాధి నిరోధక టీకాలను రైతులు తమ పశువులకు వేయించుకోవాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగోజి తండ గ్రామపంచాయతీ పరిధిలోని పెర్కగూడ గ్రామంలో ఉచిత సామూహిక గాలి కుంట వ్యాధి నిరోధక టీకాల వేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅతిథిగా హజరై టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అధికారులు, గ్రామస్తులు కలిసి ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, మాజీ సర్పంచ్ జాదవ్ హరినాయక్, డాక్టర్ కిషన్, వార్డు సభ్యులు సత్యన్న, ఆర్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ జాదవ్ రాజేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అన్నదాతకు ఎలాంటి కష్టం రానివ్వను

- ఎమ్మెల్యే పాయల శంకర్



నవతెలంగాణ-జైనథ్

అన్నదాతలకు ఏ కష్టం రానివ్వని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. మండలంలోని దీపాయిగూడ గ్రామంలో శుక్రవారం మూడు లక్షల రూపాయలతో రైతులు పంట పొలాల్లోకి వెళ్లేందుకు గ్రావెల్ రోడ్డును మంజూరు చేసి, పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా గ్రామాల్లో నుంచి వారి చేనులకు వెళ్లడానికి ముఖ్యమైన మార్గాలను గ్రావెల్ రోడ్లు వేసి వాళ్లకు సౌకర్యవంతంగా చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో చెప్పిన విధంగా మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి ఫలాలు అందించాలన్నదే బీజేపీ ముఖ్య ఉద్దేశమని గుర్తు చేశారు. గత పాలకులు తమకు ఓట్లు రాని ప్రాంతాల అభివృద్ధిని విస్మరించి వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని అన్నారు. అలాంటి వారికి పుట్టగతులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లోక కరుణాకర్ రెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, రమేష్, రాజు, ఆశన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు



నవతెలంగాణ-నార్నూర్

ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను అందిస్తుందని దానిని మహిళ సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని డీపీఎం నరేందర్, ఏపీఎం మైస రమేష్, టీజీబీ బ్యాంక్ మేనేజర్ అంబోతు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తాడిహత్నూర్ టీజీబి బ్యాంక్ ద్వారా గ్రామపంచాయతీ పరిధిలోని గణపతి మహిళా స్వయం సహాయక సంఘానికి రూ.18 లక్షలు రుణాన్ని మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలకు ప్రభుత్వం చాలా ప్రోత్సహనిస్తుందని, వాటిని సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. తాడిహత్నూర్ టీజీబీ బ్యాంకు ద్వారా మండలంలోనే మొదటి సారి ఒక సంఘానికి రూ.18 లక్షలు రుణం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. తీసుకున్న రుణాలను సంఘం సభ్యులు సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధి చెంది తిరిగి సరైన సమయంలో బ్యాంకుకు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు ఐకేపీ సిబ్బంది సునీల్, డీజీఎం రాజేందర్, సీసీలు శ్రీరామ్, సంతోష్, వీపీఏ విజయ్ ఉన్నారు.

అపూర్వం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 50సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వవిద్యార్థులు



నవతెలంగాణ-తలమడుగు

అపూర్వం ఆ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1973-74 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత శుక్రవారం వారి కలయిక జీవితాల్లో ఆనందాన్ని నింపింది. 1973-74లో పదో తరగతి పాసైన ఎదో ఒక సందర్భంలో కలిసిన వారు కొందరైతే మరికొంత మంది, విద్యా ఉపాధి, పెండ్లిళ్ల చేసుకొని ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. అయితే 50ఏండ్ల కింద గడిపిన అనందకరమైన క్షణాలు, మిగిలిన మధురానుభూతులు, ఆత్మీయ పలకరింపులు, ఉపాధ్యాయుల వాత్సల్యం మరుపురానివని గుర్తుచేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముందుగా విద్యాబుద్ధులు నేర్పి ఉద్యోగ విరమణ పొందిన గురువు కృష్ణారెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించి, పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 50 ఏండ్ల తర్వాత కలవడం ఆనంద దాయకమని అన్నారు. తోటి విద్యార్థులను కలుస్తుంటే కన్నీటి ఆనంద భాష్పాలు వస్తున్నాయంటూ గత జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు. గతంలో చదువు కొవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొని, కొంత మంది, ఉద్యోగాలు సాధించగా కొంతమంది వ్యవసాయాలు చేస్తున్నట్టు తెలిపారు. గత చదువులకు ప్రస్తుత చదువులకు ఎంతో తేడా ఉందని నేటి విద్యార్థులు అనేక సౌకర్యాలు కల్పించినప్పటికీ కొంత మంది విద్యార్థులు మధ్యలోనే చదువులు ఆపివేసి ఉండటం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు ప్రస్తుత విద్యార్థులకు అనేక సదుపాయాలకు కల్పిస్తున్నప్పటికీ విద్యార్థులు క్రమశిక్షణతో సక్రమంగా చదువుతూ తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలని సూచించారు. నేటి యువత పోటీ యుగంలో పోటీపడి చదువుతూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు, రబ్బర్లు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రావు, పూర్వ విద్యార్థులు అమృతరావు, అశోక్‌రెడ్డి, సుధాకర్, ప్రకాష్‌రెడ్డి, నర్సింగరావు, దశరథ్, విఠల్, సంజీవరెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ పాఠశాల చైర్మెన్ నేతుల గంగన్న, మేకల రవికాంత్, ఉపాధ్యాయులు వినోద్‌రెడ్డి, మురళీధర్, లలిత, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టపగలే ఎలక్ట్రీషియన్ సోముపై హత్యాయత్నం

నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని లక్కారం గ్రామపంచాయతీలో పనిచేసే ఎలక్ట్రీషియన్ గుడిపెల్లి సోముపై గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం హత్యాయత్నానికి పాల్పడ్డారు. తెలిసిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ చౌరస్తాలో నిలిచి ఉన్న సోముపై పట్టపగలు జనం తిరుగుతుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి బ్లేడుతో దాడి చేసి గొంతు కోసి పరారయ్యారు. స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స నిర్వహించారు. మెరుగైన చికిత్స కోసం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పేద విద్యార్థులు ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నిర్మల్

ప్రభుత్వం పేద విద్యార్థులకు అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఒకటో తరగతి ఉచిత సీటుకు విద్యార్థిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. హైదరాబాద్ బేగంపేట్ పబ్లిక్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతిలో ప్రవేశానికై ఈ సీటు కోసం వచ్చిన 14 దరఖాస్తుల్లో తొమ్మిది మంది హాజరయ్యారు. కాగా ఈ లక్కీ డ్రాలో తురాటి గ్రామానికి చెందిన గడ్డం తన్వి సీటును సాధించింది. మరో ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి వెయిటింగ్ లిస్టులో ఉంచారు. సీటు సాధించిన విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఒక విద్యా సంవత్సరంలో విద్యార్థిపై ప్రభుత్వం లక్ష రూపాయల వరకు వెచ్చిస్తుందని తెలిపారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్‌గౌడ్, సూపరింటెండెంట్ శ్రీదేవి, నిర్మల్ ఎఎస్‌డబ్ల్యూఓ లత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్ విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో చేరి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పాలిటెక్నిక్ కళాశాలలో చేరి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, వసతి గృహాల్లో అవగాహన కల్పించారు. పాలీసెట్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే చివరి తేదీ ఏప్రిల్ 22 వరకు ఉందని తెలిపారు. మే 17న పాలీసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. పదో తరగతి సిలబస్ ఆధారంగా రెండున్నర గంటల పాటు నిర్వహించే పాలీసెట్ ప్రశ్నాపత్రంలో గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రంలో మొత్తం 150 మార్కుల ప్రశ్నలు తెలుగు, ఆంగ్లంలో ఉంటాయన్నారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కులు ర్యాంకు ఆధారంగా వివిధ పాలిటెక్నిక్ కళాశాలలు, కోర్సులలో అడ్మిషన్స్ ఉంటాయని తెలిపారు. పాలీసెట్-2024కు సంబంధించిన పూర్తి వివరాలు, సమాచార పుస్తకాన్ని పాలీసెట్.ఎస్‌బీటీఈటీ.తెలంగాణ.గావ్.ఇన్ వెబ్‌సైట్‌లో పొందవచ్చన్నారు. పదో తరగతి పూర్తయిన, చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మూడు సంవత్సరాల డిప్లమో కోర్సులలో 60 సీట్లు చొప్పున ఉన్నాయని అన్నారు. ఉట్నూరులోని ప్రభుత్వ ఆదర్శ రెసిడెన్షియల్ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులలో 60 సీట్లు చొప్పున ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు నారాయణరెడ్డి, దత్తు, నర్సింగ్ జైనథ్, గిమ్మ హాస్టల్ సంక్షేమ, అధికారులు పాల్గొన్నారు.

పరీక్షలంటే ఆందోళన చెందొద్దు



నవతెలంగాణ-జైనథ్

పరీక్షలంటే ఆందోళన చెందవద్దని కష్టపడి చదివిన ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులవుతారని పీహెచ్‌సీ వైద్యురాలు నైనత అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిని, పిల్లల నీటి ట్యాంక్‌ని పరిశీలించారు. అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పరీక్షా సమయంలో మానసిక ఒత్తిడి గురికాకుండా శ్రద్ధతో రాయాలని అన్నారు. విద్యనే మనందరినీ ఉన్నత స్థాయికి చేరుస్తుందని తెలిపారు. అదేవిధంగా గిమ్మ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో డాక్టర్ సుచల విద్యార్థులకు పరీక్ష సమయంలో ఒత్తిడికి గురికాకుండా అవగాహన కల్పించారు.

మార్క్సిజం అజేయం : రాజన్న



నవతెలంగాణ-నిర్మల్

సోషలిస్టు విప్లవకారుడు కార్ల్ మార్క్స్ రచించిన మార్క్సిజం అజేయమైనదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు కె.రాజన్న అన్నారు. శుక్రవారం కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతిని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రజాపంథా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మాట్లాడారు. ఆర్థిక శాస్త్రంలో ఆయన చేసిన కృషి శ్రమ ఎనలేనిదని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఎందరో మేధావులు, కార్మిక సంఘాలు, కళాకారులు, రాజకీయ పార్టీలు మార్క్స్ ఆలోచనాధార, తాత్త్వికత, కృషి ప్రభావితం చేశాయని అన్నారు. చాలామంది ఆయన ఆలోచనను స్వీకరించడమో, మార్పుచేసుకోవడమో చేశారని అన్నారు. మార్క్స్‌ని సామాన్యంగా ఆధునిక సామాజికశాస్త్ర నిర్మాతల్లో ఒకరిగా పేర్కొంటారని తెలిపారు. మార్క్స్ మరణించేంతవరకూ ఆయన భావాలు ప్రధానంగా వ్యాప్తి చెందకపోయినా, మార్క్సిజం సిద్ధాంత వెలుగులో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ కార్ల్ మార్క్స్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్ రామలక్ష్మణ్, కిషన్, సాయన్న లక్ష్మణ్ వర్మ సభ్యులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటుకు భూమిపూజ



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మావల మండలంలోని వాఘాపూర్ గ్రామంలోని ముఖ్య కూడలి వద్ద రూ.5లక్షల జెడ్పీ నిధులతో ఏర్పాటు చేయనున్న హైమాస్ట్ లైటింగ్ పనులకు శుక్రవారం జెడ్పీటీసీ నల్ల వనిత భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మావల మండల అభివృద్ధికి కృషి చేస్తున్నానని, భవిష్యత్తులో మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగీత, మాజీ ఎంపీపీ చందాల ఈశ్వరి, నాయకులు నల్ల రాజేశ్వర్, ఎవన్, రాజన్న, గోవర్ధన్ రెడ్డి, విలాస్‌రెడ్డి, నారాయణ, అశోక్, మహేష్ పాల్గొన్నారు.

ప్రశ్నిస్తేనే నాణ్యమైన వస్తుసేవలు పొందుతారు



నవతెలంగాణ-నిర్మల్

వినియోగదారుడు ప్రశ్నిస్తేనే నాణ్యమైన వస్తు సేవలను పొందగలడని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు వినియోగదారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించిన రశీదులును అడిగి తీసుకోవడం ప్రతి వినియోగదారుని హక్కు అని తెలియజేశారు. వస్తువుల్లో నాణ్యతా లోపాలపై వినియోగదారుడు నిర్భయంగా ఫిర్యాదులు చేయాలని సూచించారు. వినియోగదారుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. ప్రతి అధికారి బాధ్యతగా వినియోగదారుని హక్కుల్ని వారికి తెలియజేయాలన్నారు. వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మోసపోయిన వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించి, న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. రేషన్ సరుకులు అందించే రేషన్ డీలర్ల పాత్ర చాలా కీలకమైందన్నారు. ప్రభుత్వము అందించే నాణ్యమైన రేషన్ సరుకులను వినియోగదారులకు పారదర్శకంగా అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, సివిల్ సప్లై డీఎం శ్రీకళ, డీఎస్ఓ నందిని, మెప్మా పీడీ సుభాష్, ఎల్డీఎం చంద్రశేఖర్, రేషన్ డీలర్లు, వంట గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, పెట్రోల్ బంకుల యజమానులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఫైల్స్ అందజేత

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



మండలంలోని గజ్జిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ ఫైల్స్ అందజేశారు. పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకురి శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని, ప్రతి ఒక్కరు 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన జీపీఏ సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వరలక్ష్మి, పీఆర్టీయూటీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక శ్రావణ్ కుమార్, పాక శ్రీనివాస్, సరస్వతి, మనోజ్ కుమార్, సుధాకర్, మొండయ్య, వనిత, అన్నపూర్ణ, సునీత, ఝాన్సీ పాల్గొన్నారు.

రోగనిరోధక శక్తిని పెంచేందుకు టీకాలు

నవతెలంగాణ-కెరమెరి



పశువులల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు తప్పకుండా టీకాలు వేయించాలని ఎంపీపీ పెందూర్ మోతీరాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పశువైద్యశాల ఆవరణలో పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే నెల 10 వరకు ఈ గాలి కుంటు వ్యాధికి టీకాలు అందించే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మండలంలోని రైతులు, పశువుల యజమానులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సోనియా, సిబ్బంది సురేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు దూరమై..

- కరెంట్, గ్యాస్ భారమై



నవతెలంగాణ-చింతలమానేపల్లి

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు ఆన్‌లైన్ నమోదు చేయక, ఆరు గ్యారెంటీలకు దూరమై, కరెంటు, గ్యాస్ భారమై రెండు మూడు నెలల నుండి నమోదు కాకపోవడంతో శుక్రవారం లబ్ధిదారులు మండల కార్యాలయానికి చేరుకొని ఎంపీడీఓ కోట ప్రసాద్‌కు ప్రజాపాలన దరఖాస్తు రశీదు జత చేసి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పలనలో దరఖాస్తు చేసినప్పటికీ, ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసి వంద రోజులు పూర్తయినప్పటికీ ఇప్పటికి వరకు పథకాలు పూర్తి స్థాయిలో అర్హులకు అందలేదు. ఈ కార్యక్రమంలో బాబా సాగర్, రుద్రాపూర్, రవీంద్ర నగర్-1 ఆయా గ్రామ ప్రజల పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



నవతెలంగాణ-బెజ్జూరు

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ రిపోర్టర్ సామల తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పాత్రికేయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాకే సరైన సమాధానాలు రాయాలని, సమయాన్ని వృథా చేయకూడదని, అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శ్రీరామ మోహన్, ఏలేశ్వరం శ్రీకాంత్, రాచకొండ మహేందర్, దుర్గం దేవాది, కనికుట్ల శ్రీనివాస్, బెనికి దామోధర్, ప్రధానోపాధ్యాయురాలు సునీత, కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయం ప్రత్యేక అధికారిని అరుణ, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారుబాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌటాల : ఈ నెల 18 నుండి పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా కౌటాల ఎస్ఐ మధూకర్ మండలంలోని ముత్తంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 250 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నీల్ల బాటిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా, పరీక్షలంటే భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా రాయాలన్నారు. నకల్‌పై ఆధారపడిన విద్యార్థులు భవిష్యత్తులో ముందుకు వెళ్లరని, పట్టుదలతో కష్టపడి ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఇష్టపడి చదివితే దేనినైన సాధించవచ్చని, పాస్ కావడానికి నకల్‌పై ఆధారపడితే గమ్యం ఇంతటితో ఆగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి సోమయ్య, ప్రధానోపాధ్యాయులు నారాయణసింగ్, గావుడె హన్మంతు, నానాజీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

పోషకాహార లోపం లేని సమాజమే లక్ష్యం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పోషకాహార లోపం లేని సమాజమే లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సోంబాయి తెలిపారు. మండలంలోని చిర్రకుంట సెక్టర్‌లోని వట్టివాగు(ఆర్ఆర్ కాలనీ) పాడిబండ గ్రామపంచాయతీలో పోషణ పక్షోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతి, బాలింతలు 0-5 సంవత్సరాలు పిల్లలకు ప్రతి ఒక్కరు కూరగాయలు, పండ్లు, గుడ్లు, పౌష్టికాహారం అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. వీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరు తినాలన్నారు. దీనితో పోషకాహార లోపల లేకుండా చేయడమే కాకుండా రక్తహీనత తగ్గుతుందని తెలిపారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారంలో అత్యధిక శాతం పోషకాలు ఉంటాయన్నారు. సజ్జలు, రాగులు, కొర్రలు, అరికెలు, సామలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం గ్రామానికి చెందిన గర్భిణులకు ఆత్రం శ్రావణి, కుమ్రం రాధలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ స్వప్న, పాడిబంబ కారోబార్ సీడం కైలాస్, అంగన్‌వాడీ టీచర్స్ లక్ష్మి, సరోజ, రాజేశ్వరి, లక్ష్మి, పార్వతి, నిర్మల, రత్నమాల, సరోజ, లక్ష్మి, ఆశ వర్కర్స్ పద్మ, రూప, బాలింతలు అనిత, వరలక్ష్మి హీరబాయి పాల్గొన్నారు.

ఇంటిలో జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-వాంకిడి

ఇంటిలో మంచంపై నుండి ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన పాగిడె కొండయ్య(53) అనే వ్యక్తి ఈ నెల 11న ఐటీడీఏకు సంబంధించిన సీఎఫ్‌సీకి వెళ్లి పనిచేస్తుండగా జ్వరం రావడంతో ఉదయం తిరిగి ఇంటికి వచ్చి పడుకున్నాడు. మధ్యాహ్నం రెండు గంటలకు మంచంపై నుండి లేచి నిలబడగా ఒక్కసారిగా కండ్లు తిరిగి కిందపడిపోవడంతో కొండయ్య కుడి కంతపై తీవ్ర గాయాలతో రక్త స్రావం కావడంతో స్పృహకోల్పోయాడు. దీంతో అతని భార్య పాగిడె కవిత చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం వరంగల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్టు తెలిపారు. మృతుడి భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సాగర్ తెలిపారు. మృతుడికి భార్య కవిత, ముగ్గురు పిల్లలున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ



జిల్లా గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటిపారుదల, స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పునరుద్ఘాటించారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ, ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి జిల్లా కేంద్రంలో రూ.కోటి యాభై లక్షల రూర్బన్ నిధులతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న గుండి వంతెనను అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వంతెన నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. ఆలస్యానికి కల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేక వాగులు వంకలు ఉన్నాయని వీటి వల్ల రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. వర్షాకాలంలో అనేకమంది వాగులలో గల్లంతైన సంఘటనలు చూస్తున్నామని, తాజాగా అందవెల్లి వాగులో కూడా ఒక వ్యక్తి గల్లంతుకావడం బాధాకరమన్నారు. అందవెల్లి పెద్దవాగు, గుండి వాగు బ్రిడ్జి నిర్మాణాలు పూర్తయ్యేలా చూస్తామన్నారు. గత ప్రభుత్వాలు అవసరమైన నిధులు మంజూరు చేయక బ్రిడ్జిలు ఆగిపోయాయని అలా జరగకుండా చూస్తామన్నారు. జిల్లాలో రహదారులకు అటవీ అనుమతుల కోసం ఇప్పటికే పీసీసీఎఫ్‌తో మాట్లాడామని త్వరలో అన్ని అనుమతులు వస్తాయని తెలిపారు. గుండి బ్రిడ్జి ఆలస్యం కావడానికి కాంట్రాక్టర్ల మార్పు కూడా ఒక కారణమన్నారు. రానున్న వేసవి కాలంలో మంచి నీటి ఎద్దడి లేకుండా చూస్తామన్నారు. అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్న వారు ఉన్నారని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అధికారులు కూడా ప్రజల మెప్పుకోసం ప్రజల మనసులలో నిలిచేలా పనిచేయాలని, గతంలో జిల్లాలో పనిచేసిన హైమన్ డార్ఫ్, ఎస్ఆర్.శంకరన్ జిల్లా ప్రజల గుండెల్లో ఇప్పటి వరకు ఉన్నారన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. అంతకుముందు కేబీ స్టడీ సర్కిల్ సందర్శించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని స్టడీ సర్కిల్ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సురేష్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, డీఆర్ఓ లోకేశ్వరరావు, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ సదయ్య, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సదానందం, డీపీఓ భిక్షపతి, డీఆర్డీఓ సురేందర్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, కేబీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు ఊషన్న, రాజశేఖర్, శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్యులను నియమించాలని రాస్తారోకో

- రహదారిపై గంట పాటు ఆందోళన



రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు, ప్రజలు

నవతెలంగాణ-కెరమెరి

ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులను నియమించి పేద ప్రజలు, గర్భిణులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఎంపీపీ పెందూర్ మోతీరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాథోడ్ ఉత్తం నాయక్ అన్నారు. వైద్య సిబ్బందికొరత ఉండడంతో స్థానికులతో కలిసి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి వచ్చే వరకు రోడ్డుపై నుంచి కదిలేది లేదని బైఠాయించారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించడంతో ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులను నియమించకపోవడంతో పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆస్పత్రిలో సరిపడా స్టాఫ్ నర్సులు లేక గర్భిణులకు వైద్యం ఏవిధంగా అందుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటేషన్ రద్దు చేయడంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఏర్పడిందని వాపోయారు. దీంతో గత నెల రోజులుగా మండల ప్రజలకు వైద్యం అందడం లేదని ఆరోపించారు. ధర్నా సమాచారాన్ని తెలుసుకున్న ఎస్సై గుంపుల విజయ్ కుమార్ ఆందోళన కారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. జిల్లా వైద్య శాఖరితో మాట్లాడించాలని పట్టు పట్టడంతో ఎస్సై ఫోన్‌లో సంప్రదించారు. డీఅండ్‌హెచ్ఓ ఫోన్‌లో అందుబాటులోకి రాకపోవడంతో ఆందోళన కారులకు నచ్చజెప్పడంతో రాస్తారోకో విరామించారు. ఈ కార్యక్రమంలో సాంగ్వి మాజీ సర్పంచ్ తొడసం జగన్నాథ్ రావు, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మాడావి భరత్ భూషణ్, బీఆర్ఎస్ నాయకులు మున్ను, సలీం, వినేష్, ఏఎస్సై ఉల్లాస్, సిబ్బంది ప్రేమ్ పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం





నవతెలంగాణ-బెజ్జూరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు తొమ్మిదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ వీడ్కోలు సమావేశం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, పదో తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి పాఠశాల పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. చదువుకున్న విద్య ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, కేజీబీవీ ప్రిన్సిపల్ అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాంకిడి : మండలంలోని కిర్డీ పాఠశాలలో శుక్రవారం తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మనుకుమార్ పాల్గొని మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అధైర్య పడకుండా పబ్లిక్ పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రమోద్‌కుమార్, యూటీఎఫ్ నాయకుడు ఇందూరావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌటాల : మండలంలోని ముత్తంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గావుడె హన్మంతు ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు నానాజీని, నూతనంగా వచ్చిన హెచ్ఎం హన్మంతును ఉపాధ్యాయులు సన్మానించారు. అనంతరం వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా రాసి మంచి ఫలితాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు సంవత్సరం పాటు చదివిన అధ్యాయాన్ని తొమ్మిదో తరగతి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు

నవతెలంగాణ-చింతలమానేపల్లి



మండల కేంద్రంతో పాటు బాలాజీ అనుకోడ, రుద్రాపూర్, గ్రామాల గ్రామాల్లోని వ్యవసాయ పొలాలలో మండల అధికారి రామకృష్ణ పర్యటించి మొక్కజొన్న, మిరప, వరి పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు ప్రభావం ఉందని, నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొదటిదశ గొంగళి పురుగులు ఆకులపై పత్రహరితాన్ని గోకి తింటూ ఆకులపై రంధ్రాలను చేస్తుందని, ఇటువంటి రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయన్నారు. గొంగళిపురుగు పెరిగే కొద్ది ఆకుల చివరల నుండి తింటూ ఆకులపై కత్తిరించినట్లుగా కనిపిస్తూ ఆకులను పూర్తిగా తినేస్తుందన్నారు. ఆకు సుడులను, కాండాన్ని కూడా తొలిచి రంధ్రాలను చేసి పంటను పూర్తిగా నష్టపరుస్తుందన్నారు. కత్తెరపురుగు ఉధృతి కాకుండా అరికట్టేందుకు ఇమమెక్టిన్ బెంజోయెట్ సోయేట 0.4గ్రాములు లేదా క్లోరాంత్రనిప్‌నోలు 80 మిల్లి లీటర్లు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు అధిక లాభాలు పొందాడానికి వాణిజ్య పంటలు మిరప, ఆయిల్ ఫామ్ వైపు దృష్టి సారించాలన్నారు. రైతులు పంట మార్పిడి కూడా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విజయ్, రైతులున్నారు.

యువతి అదృశ్యం

- పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీకి చెందిన కొబ్రాగడె సంధ్యారాణి(23) అనే యువతి అదృశ్యమైనట్టు ఎస్ఐ సాగర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీకి చెందిన కొబ్రాగడె సంజీవ్ కూతురు సంధ్యారాణి మండలకేంద్రంలోని సువర్ణా బట్టల దుకాణంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తుంది. ఈ నెల 13న ఉదయం 10 గంటలకు తాను పని చేస్తున్న బట్టల దుకాణానికి వెళ్లి మధ్యాహ్నం 12 గంటలకు భోజనానికి ఇంటికి వచ్చి తిరిగి దుకాణానికి వెళ్లింది. సాయంత్రం సంధ్యారాణి ఇంటికి రాకపోవడంతో ఆమె ఆచూకీ కోసం తమ బంధువుల ఇంటిలో వెతికిన ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. యువతి సెల్‌ఫోన్ కూడా స్విచ్‌ఆఫ్ వస్తుందని, ఆచూకీ తెలిసిన వారు వాంకిడి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సంధ్యారాణి తండ్రి సంజీవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీసీ సంఘం నాయకులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా పర్యటనలో భాగంగా ఆసిఫాబాద్‌కు వచ్చిన మంత్రి సీతక్క సమక్షంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్ తో సహా పలువురు సంఘం నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. బీసీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్, యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లోబడే లవ్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మండలంలోని బురదగూడ, బారెగూడ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. బాలింతలు, గర్భిణీలు, కిశోర బాలికలతో గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. అనంతరం తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజిని దేవి, అంగన్‌వాడీ టీచర్లు సాధన, ఆర్.సుమిత్ర, విజయలక్ష్మి, హెచ్ఎం భిక్షపతి, కార్యదర్శి స్వప్న, మాజీ సర్పంచి చటారె స్వాతి, ప్రణవి, లక్ష్మి, భాగ్యలక్ష్మి, ఆసికాబేగం, గర్భిణిలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో భూగర్భ గనులశాఖ ఏడీగా విధులు నిర్వహించిన నాగరాజు వికారాబాద్‌కు బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కమిటీ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎండీ ఆసిఫ్ అలీ మాట్లాడుతూ నాగరాజు సేవలు ఎంతో గొప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మసాడే చరణ్, సీనియర్ నాయకులు సలీం, జమీర్, దీపక్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రారంభించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-బెజ్జూరు

మండల కేంద్రంలోని పశువైద్య సహాయకులు జితేందర్‌తో కలిసి ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా జావిద్ అలీఖాన్ గోల్కొండ వీధిలో శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ఆవులు, గేదెలు, దున్నలు, ఎద్దులకు సీజన్‌లో వచ్చే వ్యాధుల నుండి కాపాడుతూ పశు వైద్యాధికారులు పశువులకు ఇచ్చే టీకాలను వేయించాలని, అదేవిధంగా పశువులకు ఏ సమస్య వచ్చినా వైద్యాధికారుల సూచనల మేరకు వాటికి మందులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర మనోహర్, మాజీ సర్పంచ్ పెద్దల సుగుణ, మాజీ వార్డుసభ్యులు పెద్దల లలిత, నాయకులు తెలంగాణ జావిద్, పెద్దల శంకర్, వినోద్ పాల్గొన్నారు.

ఆర్టీసి డిపో మేనేజర్‌గా విశ్వనాథ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఆసిఫాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్‌గా విశ్వనాథ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లాకు చెందిన విశ్వనాథ్ గతంలో అసిస్టెంట్ డిపో మేనేజర్‌గా డిపోలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లారు. తిరిగి డిపో మేనేజర్‌గా పదోన్నతి పొంది ఆసిఫాబాద్‌కు వచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ డిపో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ పనిచేసిన శ్రీధర్ రాణిగంజ్ డిపోకు బదిలీపై వెళ్లారు. ఈ సదర్భంగా నూతన డిపో మేనేజర్‌ను సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com

ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం ఖాయం

నవతెలంగాణ-జన్నారం



ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం ఖాయమని రాజన్న సిరిసిల్ల జిల్లా డీఆర్డీఏ పీడీ శేషాద్రి అన్నారు. శుక్రవారం మండలంలోని కలమడుగు జడ్పీ పాఠశాలలో చదువుకుంటున్న టెన్త్ విద్యార్థులకు నిర్వహించిన ఫేర్వెల్ పార్టీలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే ప్రామాణికాలుగా ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు భయం వీడి పరీక్షలను బాగా రాయాలని సూచించారు. ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి 10/10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్షీరాం జయంతి

నవతెలంగాణ-లక్షెట్టిపేట



అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాన్షిరాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజకీయవేత్త, సామాజిక కార్యకర్త కాన్షిరాం బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని తెలిపారు. కులాన్ని నిర్మూలిద్దాం, బహుజన సమాజాన్ని నిర్మిద్దామని దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ముల్కల రాందాస్, కార్యదర్శి బైరం రవి, నాయకులు రాజన్న, విక్రమ్, బానెష్, నవీన్ పాల్గొన్నారు.

జన్నారం ఎస్ఐగా రాజవర్ధన్

నవతెలంగాణ-జన్నారం

జన్నారం మండల నూతన ఎస్సైగా కొండేటి రాజవర్ధను నియమిస్తూ రామగుండం సీపీ శ్రీనివాసులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఎస్సైగా పనిచేసిన సతీష్ రామగుండం కమిషనరేటుకు బదిలీ అయ్యారు. మంచిర్యాల మూడవ ఎస్సైగా పనిచేసిన రాజవర్ధన్‌ను నియమించారు. ఆయన త్వరలో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఎఫ్ఆర్ఓగా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరణ

జన్నారం ఎఫ్ఆర్ఓగా కె.లక్ష్మి నారాయణ బాధ్యతలు స్వీకరించారు. దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన ఆయన తిరిగి వచ్చారు. అప్పటి నుండి ఇందన్‌పల్లి రేంజ్ ఆఫీసర్ హఫీజొద్దీన్ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించారు. ఎట్టకేలకు లక్ష్మి నారాయణ జన్నారం ఎఫ్ఆర్ఓగా బాధ్యతలు స్వీకరించడంతో రేంజ్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

ఎక్స్‌టర్నల్ పోస్టుల్లో వెల్డర్ అభ్యర్థులకు అన్యాయం

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో వెలువడిన ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్‌లో వెల్డర్ అభ్యర్థులకు అన్యాయం జరిగగిందని వెల్డర్ టెక్నికల్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీఐ(వెల్డర్) చేసిన వారికి సింగరేణిలో ఒక పోస్ట్ కూడా కేటాయించలేదని, ఇలాంటి నోటిఫికేషన్ ఎప్పుడు సింగరేణిలో చూడలేదన్నారు. ఈ సారి నోటిఫికేషన్ కోసం ఎంతో ఆశతో ఎదురుచూసిన వెల్డర్ అభ్యర్థులకు ప్రభుత్వం చాలా అన్యాయం చేసిందని వాపోతున్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు సరిగా లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉద్యోగ అవకాశాలు మెరుగవుతుందని అనుకున్న తాము నోటిఫికేషన్ చూసి నిరాశ చెందాల్సి వస్తుందన్నారు. సింగరేణి అధికారులు, ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని వెల్డర్ అభ్యర్థులకు కూడా పోస్టులు కేటాయించి న్యాయం చేయాలంటున్నారు.

సింగరేణిలో ఉద్యోగం కల : శ్రీపెల్లి రాజు

సింగరేణిలో ఉద్యోగం సాధించడం నా కల. మా నాన్న కులవృత్తిని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. ఎలాగైనా సింగరేణిలో ఉద్యోగం సాధించాలని ఐటీఐ వెల్డర్ 2021లో పూర్తి చేశాను. అప్పటి నుండి సింగరేణిలో ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నాను. గురువారం విడుదలైన నోటిఫికేషన్లో వెల్డర్ అభ్యర్థులకు పోస్టులు కేటాయించక పోవడంతో నిరాశకు గురయ్యాను. నా కల కలగానే మిగలకుండా సింగరేణి, ప్రభుత్వ అధికారులు వెల్డర్ అభ్యర్థులకు కూడా పోస్టులు కేటాయించాలి.

సింగరేణిలో ఉద్యోగం కోసమే ఐటీఐ చేశా : గోమాస శ్రీకాంత్

బెల్లంపల్లి మండలంలోని చొప్పరపల్లిలో నివాసం ఉంటున్నాను. సింగరేణిలో ఉద్యోగం పొందడం కోసమే ఐటీఐ వెల్డర్ చేశాను. కానీ గురువారం వెలువడిన నోటిఫికేషన్‌లో ఐటీఐ వెల్డర్ వాళ్లకి పోస్టులు కేటాయించకపోవడంతో ఉద్యోగం పొందాలి అన్న ఆశలు అడియాశలయ్యాయి. అయితే వెల్డర్ అభ్యర్థుల ఆవేదనను అర్థం చేసుకొని పోస్టులు కేటాయించాలి.

పదోన్నతితో ఉద్యోగి బాధ్యత పెరుగుతుంది



నవతెలంగాణ-నస్పూర్

పదోన్నతితో ఉద్యోగి బాధ్యత మరింత పెరుగుతుందని శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌లో యాక్టింగ్ ఆధారంగా ప్రమోషన్లు పొందిన ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమోషన్ పొందిన ఉద్యోగులను అభినందించినారు. ప్రతి ఒక్క ఉద్యోగి తప్పనిసరిగా రక్షణతో పనిచేయాలని, రక్షణ పరికరాలు ధరించి విధులకు హాజరు కావాలన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రక్షణ పరికరాలు ధరించి, రక్షణ సూత్రాలు పాటించి విధులు నిర్వహించడం ద్వారా సంస్థ పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుదీర్ జక్కుల్ వార్, గుర్తింపు సంఘం నాయకులు ఎస్కె బాజీ సైదా, ప్రాజెక్ట్ ఇంజనీరు చంద్రశేఖర్, పిట్ సెక్రెటరీ మోతె లచ్చన్న, రక్షణ అధికారి ఐ. శ్రీనివాస్, అధికారుల సంఘం ప్రతినిధి ఎస్కె కమ్రుద్దీన్, సంక్షేమ అధికారి శంకర్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే జైలు

నవతెలంగాణ-తాండూర్

అడ్డదారిన సంపాదించాలని తపనతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ అన్నారు. శుక్రవారం గుడుంబా నాటు తయారీదారులను ఎక్సైజ్ శాఖ అధికారులు బైండోవర్ చేయగా నిందితులకు తహసీల్దార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. నాటసార తయారీ వల్ల తమ కుటుంబంతో పాటు తాగే వారి కుటుంబాలు కూడా బలి అవుతాయన్నారు. నాటుసార తయారీ మానుకోకుంటే జైలు శిక్ష జరిమాన పడుతుందని హెచ్చరించారు. తాండూర్ మండలం కిష్టంపేటకు చెందిన గుమ్ముల ఎల్లయ్యను నాటు సారా కలిగి ఉన్నాడన్న నేపంతో ఎక్సైజ్ అధికారి అశోక్ తహసీల్దార్ ముందట బైండోవర్ చేశారు.

ఘనంగా డీఎస్పీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్

ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలో ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కమిటీ, ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకుడు టి.ప్రశాంత్ జెండా ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ కాన్షీరామ్ ఆశయాలు నెరవేర్చడానికి మాత్రమే పుట్టిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యస్థాపన కేవలం ధర్మసమాజ్ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జంగాపెల్లి రామస్వామి, నందిపాటి రాజు, తాళ్ళపెల్లి చంద్రశేఖర్, రేగుంట రాకేష్, వెంకటేష్, దుర్గంహేమచంద్ర, రమేష్, పెరుక సత్తన్న, బీసీ నాయకులు సదానందం, తిరుపతి, రవి పాల్గొన్నారు.



పరస్పర సమాచారంతో

మావోయిస్టుల కట్టడి సులభతరం

- ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక నిఘా అవసరం
- రామగుండం సీపీ శ్రీనివాస్



మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-జైపూర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణపై పోలీసు అధికారులు దృష్టి సారించారు. ఎన్నికల నేపథ్యంలో ఇరు రాష్ట్రాల, సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పని చేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషి చేయాలని రామగుండం కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహారాష్ట్ర, రామగుండం పోలీస్ కమీషనరేట్, సరిహద్దు జిల్లాల పోలీసు అధికారులు సమావేశమయ్యారు. పరస్పర సమాచారం చేరవేసుకోవడం ద్వార మావోయిస్టుల కట్టడి సులభతరమవుతుందని అభిప్రాయపడ్డారు. రాబోవు ఎన్నికల దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవల్సిన ముందు జాగ్రత్తలుపై సమీక్షించారు. ప్రధానంగా మావోయిస్టుల కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసుకోవాలని, సరహద్దుల వద్ద భద్రత చర్యలు పటిష్టం చేయాలని నిర్ణయించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరుతూ సంబంధిత అధికారులతో జరిపిన చర్చల్లో పలు సూచనలు చేశారు. ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు, మద్యం, డబ్బు ఇతర అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దుల నుండి అక్రమంగా మద్యం, మహారాష్ట్ర దేశీదారు, గంజాయి రవాణను నియంత్రించడం, ఇరు రాష్ట్రాల అధికారులు సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకుంటు సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలన్నారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలతో సరిహద్దుల్లో ఉన్న సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్‌బీడబ్ల్యూ వారెంట్స్‌ల విషయంలో రాష్ట్రాల పోలీసులు ఒకరికొకరు సహకరించుకోవాలని సూచించారు.

తునికాకు బోనస్ చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి

నవతెలంగాణ-జైపూర్

2018-2022 సంవత్సరాలకు సంబంధించిన తునికాకు కూలీలకు బోనస్ వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. శుక్రవారం చెన్నూర్ పట్టణంలో కోటపల్లి, వేమనపల్లి, చెన్నూర్, భీమారం మండలాకు చెందిన కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామల ఉమరాణి అధ్యక్షతన జిల్లా కమిటి సభ్యులు బోడంకి చందుతో కలిసి తునికాకు సేకరణకు సంబంధించిన బోనస్ చెల్లింపుల్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అటవీ అధికారులు తునికాకు బోనస్ డబ్బుల చెల్లింపులో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసిన ఆయన బోనస్ చెల్లింపులో నిర్లక్ష్యం చేస్తే అటవీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నామని హెచ్చరించారు. అదేవిధంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, పోరాటాలకు వెనుకాడేది లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సమస్య అధికంగా కన్పిస్తుందని, తక్షణమే నీటి సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ పథకాలు రేషన్ కార్డులకు సంబంధం లేకుండా అందరికి వర్తించే విధంగా చర్యలు తీసుకుంటూ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పట్ల సమావేశంలో చర్చించిన సీపీఐ(ఎం) కార్యాచరణకు సిద్ధమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రన్న, సమ్మక్క, నగేష్, కుమార్, పద్మ, లక్ష్మి, సరిత, నాగజ్యోతి, రాజేశ్వరి, యామిని, రాణి, భూదక్క, అశ్విని, పద్మ సంధ్య, రాజన్న, తిరుమల్, ఎల్లక్క, భానుమతి, లక్ష్మి, సంధ్య, మంజుల పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పథకంతో ఎలాంటి ప్రయోజనం లేదు

- నియోజకవర్గంలో తాగు నీటి ఇబ్బందులు
- పదేండ్ల బీఆర్ఎస్‌లో ప్రజా అవసరాలను గుర్తించలేదు : ఎమ్మెల్యే వివేక్

నవతెలంగాణ-జైపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 3 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం మండల కేంద్రంలో ప్రారంభించారు. జాతీయ రహదారి 363 నుండి మంతెన లక్ష్మణ్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మించనున్నామని తెలిపిన ఆయన గత ప్రభుత్వం అమలు చేసిన మిషన్ భగీరథ పథకం పనుల నిర్వాహణ తీరును విమర్శించారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడ చూసినా తాగు నీటి సమస్య కన్పిస్తుందని, తాగు నీటి ఇబ్బందులు తొలగించాలని గ్రామీణులు కోరుతున్నారన్నారు. మిషన్ భగీరథ పథకం పనుల నిర్వాహణపై సంబంధిత శాఖ అధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ వైఫల్యం గుర్తించినట్లు తెలిపారు. నాసిరకం పైపులు, పనుల నిర్వాహణ తీరులో గల లోపాల కారణంగా తాగు నీటి సమస్యకు పరిష్కారం లభించలేదన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజల అవసరాలను గుర్తించలేదని ఆరోపించారు. రోడ్డు సౌకర్యం లేక గ్రామీణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రధానంగా తాగు నీటి ఇబ్బందులతో పాటు రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఫయాజోద్దీన్, రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సంతోషం చంద్రశేఖర్, కోఆప్షన్ మెంబర్ జైనోద్దీన్, నాయకులు మంతెన లక్ష్మణ్, జక్కుల వెంకటేశం, చల్ల సత్యనారాయణ రెడ్డి, బేతు తిరుపతి రెడ్డి, తుమ్మనపల్లి రామారావు, బేద మల్లేష్, అన్నం వెంకన్న, ముదాం రమేష్, సుంకరి శ్రీనివాస్, శీలం వెంకటేశం, కటుకూరి సత్యం పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



పట్టణంలో పలు అభివృద్ధి పనులను శుక్రవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. స్థానిక 7వ వార్డు గద్దెరాగడి సాయి కుటీర్ వద్ద రూ.18.8 లక్షల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్, 3వ వార్డు బీ జోన్ పోచమ్మ బస్తిలో రూ.లక్ష జనరల్ ఫండ్‌తో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మెన్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు కొక్కుల ప్రవంతి, సత్యనారాయణ, పొలం సత్యం, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, ఒడ్నాల శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, మహంకాళి శ్రీనివాస్, ఆకుల రాజన్న, అక్కల లచ్చయ్య మెట్ట సుధాకర్, రామకృష్ణా పాల్గొన్నారు.

పోషకాహార పక్షోత్సవాలు

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని సోమగూడెం కొత్త కాలనీలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడలో భాగంగా పోషకాహార పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సంధర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ 3 నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో పాటు పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందన్నారు. చిరు ధాన్యాల ఉపయోగాలు, పోషక విలువలు, తల్లిపాల ప్రాముఖ్యత, అదనపు ఆహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వకుళాదేవి, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలే లక్ష్యం



నవతెలంగాణ-దండేపల్లి

గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, మౌళిక వసతుల కోసం డీఎంఎఫ్‌టీ నిధుల నుండి రూ.4 కోట్ల 17 లక్షలు, వివిధ గ్రామాల్లో మురికి కాలువల నిర్మాణం కోసం రూ.43 లక్షలు మంజూరయ్యాయి. శుక్రవారం ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జెడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి వసతులు కల్పిస్తూ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అదనపు గదుల నిర్మాణానికి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, బొడ్డు కమలాకర్, మన్నె మనమ్మ, కొంగల నవీన్, పార్టీ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, నాయకులు బిల్లకురి శంకరయ్య, ఇప్ప రవి, జాబు కాంతారావు, వెంగళరావు, పెంట సత్తయ్య నారాయణ ప్రతాప్ ధర్మయ్య, మహేష్, రాకేష్, రాజన్న, నగేష్ పాల్గొన్నారు.

విద్యుత్ జేఈకి రాష్ట్ర స్థాయి అవార్డు

నవతెలంగాణ-జన్నారం

టాన్స్‌కో, డిస్కాం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్, అథ్లెటిక్స్ సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజులుగా యాదగిరి గుట్టలో నిర్వహించారు. దానిలో భాగంగా 33 జిల్లాలోని 150 మంది రాష్ట్ర స్థాయిలో పాటల పోటీలలో పాల్గొనగా పురుషుల విభాగంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో జన్నారం శాఖ జేఈ ఎం.లచ్చన్న మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా అతనికి నిర్వాహకులు రాష్ట్రస్థాయి అవార్డును అందించారు. పలువురు శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు లచ్చన్నను అభినందించారు.

కాంగ్రెస్ యువజన కార్యదర్శిగా నవీన్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా కొప్పర్తి నవీన్ ఎన్నికయ్యారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ రెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొప్పర్తి నవీన్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలు సురేఖ ప్రేంసాగర్ రావు, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్ రావు, జి వినోద్, వివేక్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.

నాణ్యమైన మాంసాన్నే విక్రయించాలి



నవ తెలంగాణ-జన్నారం

మండలంలో ఉన్న చికెన్, మటన్ షాపుల యజమానులు, ప్రజలకు నాణ్యమైన మాంసాన్నే విక్రయించాలని పోన్కల్ మేజర్ గ్రామపంచాయతీ ఈఓ రాహుల్ తెలిపారు. శుక్రవారం మాంసం విక్రయదారులతో గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. చనిపోయిన కోళ్లు, చనిపోవడానికి సిద్ధంగా ఉన్న మేకలు, గొర్రెలను తెచ్చి విక్రయిస్తున్నారని తమకు ఫిర్యాదు వచ్చిందన్నారు. నాణ్యమైన మాంసాన్ని విక్రయించాలన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్రీడా స్ఫూర్తిని చాటాలి

నవతెలంగాణ-హాజీపూర్

క్రీడాకారులు ఆటల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఎస్సై గోపతి సురేష్ అన్నారు. శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నంనూర్ పునరావాస కాలనీలో నిర్వహించారు. ఎస్సై ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఆటల్లో రాణించాలంటే ఫిట్నెస్‌తో అవసరమని తెలిపారు. దీని కోసం నిత్యం సాధన చేయాలనీ సూచించారు. చదువుతో పాటు క్రీడలు మంచి జీవితాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒడ్డే బాలరాజు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వడ్డే రాజమౌళి, లగిశెట్టి రాజయ్య, ఒడ్డే శ్రీనివాస్, గోపు లింగన్న, కుంకుమల్లు, నిర్వాహకులు గోపు మధుకర్, జీళ్ల చంద్రశేఖర్, గోపు సంతోష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

నవతెలంగాణ-జైపూర్

నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని ఎంపీడీఓ రాధ రాథోడ్ అన్నారు. శుక్రవారం భీమారం మండల పరిధిలో గల వివిధ గ్రామ పంచాయతీలను సందర్శించారు. ఎంపీఓ సతీష్ రెడ్డితో కలిసి ఎల్కేశ్వరం, ఆరెపల్లి, మద్దికల్, కొత్తపల్లి గ్రామాల్లో నర్సరీల్లో మొక్కలు పెంచుతున్న తీరును పరిశీలించారు. వేసవి ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రతి మొక్కను సంరక్షించేల ఎప్పటికప్పుడు నీటి తడులు అందించాలని సూచించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య పనులు నిరంతరంగా కొనసాగించాలని ఆదేశించారు. అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

సమయాన్ని వృథా చేయకుండా చదవాలి



నవతెలంగాణ-మందమర్రి

సమయాన్ని వృథా చేయకుండా చదవాలని జీఎం మనోహర్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం సింగరేణి కాలరీస్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు జీఎం మనోహర్ చేతుల మీదుగా హాల్ టికెట్లను అందజేశారు. ప్రతీ విద్యార్థి సమయాన్ని వృథా చేయకుండా ఇప్పటివరకు చదివిన అంశాలన్నింటినీ పునశ్చరణ చేసుకోవాలని జీఎం అన్నారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో భయాందోళనకు గురికాకుండా ఉండాలన్నారు. 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. మొదటి పబ్లిక్ పరీక్ష కావడంతో ఏ ఏ ప్రశ్నలు అడుగుతారు..ఎలా చదవాలి అని ఒక రకమైన ఒత్తిడి ఉంటుందని కానీ ముందుగా నిర్వహించే ప్రీఫైనల్ పరీక్షలు తర్వాత రాయబోయే పరీక్షల విధానం ఒకేలా ఉంటుందనే అవగాహన ఉంటే ఎలాంటి ఒత్తిడి లేకుండా రాసే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్లు, హాల్ టికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రాజేశ్వర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ అండ్ ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు అందజేత

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు శుక్రవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో దబ్బెటి సంతోష్ అందించారు. ఈ సందర్భంగా మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, కొమ్ము శ్రీధర్, తిరుపతి రెడ్డి, వంశీక్రిష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-జన్నారం



ఈనెల 18 నుంచి నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాల(బాయ్స్), ప్రభుత్వ పాఠశాల(బాలికలు), లిటిల్ హాండ్స్ ప్రయివేట్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. బాయ్స్ పాఠశాలలో 200, బాలికల పాఠశాలలో 176, లిటిల్ హాండ్స్‌లో 240 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాటు పూర్తి చేసామన్నారు. విద్యార్థులు స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కోరారు.

ప్రతిపాదిత రోడ్డులో పిచ్చి మొక్కల తొలగింపు

నవతెలంగాణ-జైపూర్



రమారావుపేట్ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార నిర్మించే ప్రతిపాదిత రోడ్డులో పిచ్చి మొక్కలు తొలగిస్తున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణ తెలిపారు. గ్రామస్థుల సౌకర్యార్థం రామారావుపేట్ నుండి గోదావరి నది ఒడ్డు వరకు ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మించేందుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. శుక్రవారం పనుల నిర్వాహణ తీరును పర్యవేక్షించి గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్నుల వసూలు తీరును పరిశీలించారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం చేయకుండా వంద శాతం పన్నుల వసూళ్ల పూర్తి చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. మండల పరిదిలో ఇంటి పన్ను వసూళ్ల కొనసాగుతుండగా రామారావుపేట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనారోగ్యం కారణంగా అందుబాటులో లేనందున పన్ను వసూళ్లలో కొంత జాప్యం జరుగుతున్నట్లు తెలిపారు.

క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వచ్చే విద్యా సంవత్సరం కొరకు ఆసిఫాబాద్ గిరిజన క్రీడ పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాలలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి క్రీడ పరీక్ష పోటీలను నిర్వహించగా పోటీలను ఏటీడీఓ క్షేత్రయ్య జెండా ఊపి ప్రారంభించారు. గిరిజన క్రీడా అధికారి బండమీనారెడ్డి మాట్లాడుతూ నాలుగు జిల్లాల నుండి 85 మంది నాలుగో తరగతి చదువుతున్న బాలికలు పాల్గొన్నారన్నారు. ఈ క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు 9 అంశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన 40 మంది విద్యార్థినీలను ఆసిఫాబాద్ గిరిజన క్రీడా పాఠశాలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ ఉద్ధవ్, ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, మంచిర్యాల జిల్లా క్రీడల అధికారి బండ జీవరత్నం, వ్యాయామా ఉపాధ్యాయుడు మధుసూదన్,పేట సెక్రెటరీ కృష్ణమూర్తి, కోచ్లు విద్యసాగర్, అరవింద్, తిరుమల్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు నరసయ్య, సంగీత, వరలక్ష్మి, కృష్ణ, రవీందర్, మంగవతి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఫ్లెక్సీకి పాలాభిషేకం



నవతెలంగాణ-నస్పూర్

రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులాల వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లుగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. రెడ్డి కులస్తులలో కూడా పేదవారు ఉన్నారని, ఈ కార్పొరేషన్ ద్వారా పేద విద్యార్థుల చదువుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు అనుమాండ్ల వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దూదిపాల విజయపాల్ రెడ్డి, నాయకులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, పాకాల మహిపాల్ రెడ్డి, అన్ రెడ్డి, సమ్మిరెడ్డి, కొమ్మిడి మల్లారెడ్డి, గడ్డం మహిపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, నరసింహ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు

మానవ సేవే మాధవ సేవ



నవతెలంగాణ-లక్షెట్టిపేట

'మానవ సేవే మాధవ సేవ' అని సామాజిక్ జాగృతి ట్రస్ట్ ఫౌండర్ సరిత ఓజా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో 'సామాజిక్ జాగృతి ట్రస్ట్' ఆధ్వర్యంలో సుమారు 100 విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ సరిత ఓజా మాట్లాడుతూ సేవతోనే ఆత్మ సంతృప్తి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులకు వీలైనంత సహాయం చేస్తే ఈ ప్రపంచంలో చాలా వరకు బాధలను నివారించవచ్చన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు సేవ దృక్పథం ఉంటేనే జీవితంలో అద్భుతంగా రాణిస్తారని అన్నారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ విద్యార్థులకు సేవ గుణం పట్ల అవగాహన కల్పించడానికే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కళాశాలలో చదువుకుని సమాజానికి సేవ చేసినప్పుడే విద్యార్థి జీవితం సార్థకమవుతుందన్నారు. 67 ఏండ్లు వచ్చిన సామాజిక్ జాగృతి ట్రస్ట్ సెక్రటరీ దీపా జైన్ సేవలందించడం నేటి యువతకు ఆదర్శమన్నారు. అనంతరం ట్రస్ట్ ఫౌండర్ సరిత ఓజా, సెక్రటరీ దీపా జైన్, ఇతర సభ్యులను శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఏప్రిల్ 1 నుండి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టీఎస్ఆర్టీసీ ఆదిలాబాద్ డిపోలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్స్ శిక్షణ నూతన బ్యాచ్ ఏప్రిల్ 1 నుండి ప్రారంభమవుతోందని డిపో మేనేజర్ కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు హెవీ మోటార్ డ్రైవింగ్ నేర్చుకోవడానికి డిపో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం 30 రోజులు ఉంటుందని పేర్కొన్నారు. ఫీజు రూ.15600 ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు తప్పనిసరిగా లైట్ మోటార్ డ్రైవింగ్ లైసెన్స్, బ్యాచ్ నెంబర్ కలిగి ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు ఆదిలాబాద్ డిపో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ ఎస్కె యూసుఫ్ సెల్ నెం.7382840349 ,9959226002ను సంప్రదించాలని సూచించారు.

కుష్ట వ్యాధిగ్రస్తుల సర్వే పరిశీలన

నవతెలంగాణ-తలమడుగు

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపులో భాగంగా శుక్రవారం మండలంలోని కజ్జర్ల, దేవాపూర్ గ్రామాలలో జరుగుతున్న సర్వేలను జిల్లా కుష్ట వ్యాధి నివారణ అధికారి డాక్టర్ గజానన్ పరిశీలించారు. ఈ నెల 11 నుంచి నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేలో భాగంగా ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేస్తున్నారన్నారు. అనంతరం దేవాపూర్ ఉప ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ అధికారి వామన్‌రావ్, ఎల్డీ రమణచారి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రణీత్, ఆశా కార్యకర్తలు లక్ష్మి, గంగమ్మ, రాణి పాల్గొన్నారు.

ఉత్సాహంగా వీడ్కోలు సమావేశం



దండేపల్లి

నవతెలంగాణ-దండేపల్లి

మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తమ అనుభవాలు, ఉపన్యాసాలు తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ముగింపులో విద్యార్థులు చేసిన పాటలు, నృత్యాలు, డ్యాన్సులతో పాఠశాలలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

కాసిపేట : మండలంలోని దేవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం రాథోడ్ రమేశ్ అధ్యక్షతన ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాథోడ్ రమేశ్, ఉపాధ్యాయులు సురేశ్ బాబు, దామోదర్ రెడ్డి, అంజత్ పాషా, లచ్చన్న, రాజేశం, రాజేశ్, అనీత, మహేశ్, రజిత, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : మండలంలోని చింతగూడ జెడ్పీఎస్ఎస్‌లో శుక్రవారం తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశం అలరించింది. ఈ సందర్భంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాసాల ప్రభాకర్, ఉపాధ్యాయులు కె సుధాకర్, బి శ్రీనివాస్, గులాబ్‌రావు, సంపత్, మోహన్ దుర్గం, సాంబశివరావు, పండరీనాథ్, నరేందర్‌రావు, ప్రదీప్‌కుమార్, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.



కాసిపేట



కాగజ్‌నగర్

పది వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉదయం 9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. 9,637 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అధికారులు, అవసరమైన సిబ్బందిని నియమించామన్నారు. ప్రశ్నా, జవాబుపత్రాల తరలింపుకు బందోబస్తు ఏర్పాట్లతో పాటు పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టమని తెలిపారు. ఉదయం 9 గంటలలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సందేహాలకు హెల్ప్ లైన్ నం.7032463114లో సంప్రదించవచ్చని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో తాగునీరు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలో మొబైల్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబోమని స్పష్టం చేశారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నస్పూర్

2024-25 విద్యా సంవత్సరానికి గాను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతిలో ప్రవేశానికి అర్హత గల విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డితో కలిసి లక్కీ డ్రా పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత విద్యాభ్యాసానికి 1వ తరగతిలో ప్రవేశాలకు జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశామని తెలిపారు. హాజీపూర్ మండలం పడ్తనపల్లికి చెందిన కాంపల్లి సాయిసహర్ష, కోటపల్లి మండల కేంద్రానికి చెందిన కొంకటి ఆరాధ్యలు ఉన్నారన్నారు. వెయిటింగ్ లిస్టులో మందమర్రికి చెందిన కదాసి సుహాస్, చందారంకు చెందిన గొగర్ల సెలెన మహంతి ఉన్నారని తెలిపారు. జిల్లాకు 2 సీట్లు కేటాయించగా 32 దరఖాస్తులు అందాయని, ఇందులో 26 మంది డ్రాకు ఎంపిక కాగా 6 దరఖాస్తులు తిరస్కరించామన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమస్యలను పరిష్కరించాలి : ఏఐటీయూసీ నాయకులు



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఎస్ అండ్ పీసీ డిపార్ట్‌మెంట్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెక్యూరిటీ జీఎం దీక్షితులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే వీరభద్రయ్య, ముష్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా మాట్లాడుతూ శ్రీరాంపూర్ డివిజన్‌లో సెక్యూరిటీ గార్డ్స్ కొరత అధికంగా ఉన్నందున ఇంటర్నల్ సెక్యూరిటీ గార్డ్స్ నియమకాలు చేపట్టాలని, ఎస్ అండ్ పీసీ డిపార్ట్‌మెంట్స్ ఎస్-1 తీసివేసి సెక్యూరిటీ గార్డ్స్ అందరికీ అన్ని గ్రేడేలు, పీహెచ్డీలు వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, ఫిట్ కార్యదర్శి ఆడేపు మల్లికార్జున్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు పి.అశోక్, ఏ.శ్రీధర్, పి.సదానందం, బి.రామచందర్, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా డీజీఎం(సివిల్)గా పనిచేసి కార్పొరేట్ జీఎం సివిల్ కార్యాలయానికి బదిలీపై వెళ్తున్న ఆర్ సతీష్‌బాబును శుక్రవారం బెల్లంపల్లిలోని గోలేటి జీఎం కార్యాలయంలో జీఎం డి రవిప్రసాద్ కాంట్రాక్టర్లతో కలిసి ఘనంగా సన్మానించారు. బెల్లంపల్లి ఏరియాలో ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఈఈ రాజేంద్రప్రసాద్, సివిల్ కాంట్రాక్టర్లు గోపికృష్ణారెడ్డి, హైడిదర్ మురళీ, మహేందర్, తిరుపతి పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ - రెబ్బెన

సింగరేణి అవుట్ సోర్సింగ్ కార్మికులుగా సింగరేణి భూ నిర్వాసితులకు ప్రాధాన్యత ఇవ్వాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ డి రవిప్రసాద్ అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో బెల్లంపల్లి ఏరియాలోని కాంట్రాక్టర్లు, సివిల్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. సింగరేణి గనుల కోసం భూములు ఇచ్చిన వారికి 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. నిర్వాసితుల కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలన్నారు. బెల్లంపల్లి ఏరియా ఉత్పత్తి, సివిల్ పనుల్లో ముందంజలో ఉందని, దానికి కాంట్రాక్టర్ల సహకారం ఉందన్నారు. కార్యక్రమంలో డీజీఎం సివిల్ ఆర్ సతీష్‌బాబు, ఈఈ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

భార్గవ్‌పై సస్పెన్షన్ కొనసాగింపు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రెబెల్ అభ్యర్థికి అనుకూలంగా పని చేసిన నలుగురు నాయకులను ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించబోమని, ఆరేళ్ల పాటు సస్పెన్షన్ ఎత్తివేసే ప్రసక్తేలేదని అధిష్టానం స్పష్టం చేసింది. ఇటీవల డిసిసి మాజీ అధ్యక్షుడు భార్గవ్ దేశ్‌పాండేపై సస్పెన్షన్ ఎత్తివేత లేఖను ఉపసంహరించామని, అతనిపై సస్పెన్షన్ కొనసాగుతుందని టీపీసీసీ క్రమశిక్షణాసంఘం అధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు సస్పెన్షన్ కొనసాగింపు లేఖను మాజీ భార్గవ్ దేశ్‌పాండేకు పంపడంతో పాటు ఫోన్ ద్వారా సమాచారమిచ్చామన్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదన్నారు.

యూనిట్స్‌ను త్వరగా గ్రౌండింగ్ చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

యూనిట్స్‌ను త్వరగా గ్రౌండింగ్ చేయాలని లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో బ్యాంకర్స్‌తో కలిసి పిఎంఎఫ్ఎంఈ, ఐటీడీఏ రుణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లావాదేవీలు సక్రమంగా నిర్వహించుకోవాలని తెలిపారు. యూనిట్స్ త్వరగా గ్రౌండింగ్ చేయాలని బ్యాంకర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎం శోభారాణి, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

ముత్యంపల్లిలో విద్యార్థుల మానవహారం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎన్నికలకు సంబంధించి నినాదాలతో మానవహారం నిర్వహించారు. ఓటు హక్కు బాధ్యతొపై, ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యాయులు పుష్పలత, బండ శాంకరి, పల్లె గోపాల కృష్ణరావు, జ్యోతి, మాధవి లత, అర్చన, సంగీత పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఆసిఫాబాద్ సీఐ రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సరస్వతి శిశుమందిర్‌లో చదువుకున్న వారు ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. అనంతరం వార్షికోత్సవానికి సంబంధించి పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఐచ్ఛిక, శారీరక, రంగస్థల, అభినయ, గేయాలు, కోలాటం, ఇలాంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న డీఎంకు వీడ్కోలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పనిచేసి రాణిగంజ్ డిపో మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న శ్రీధర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం డిపో ఆవరణలో ఆర్టీసీ ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో శ్రీధర్ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విశ్వనాథం, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏఎంఎఫ్ ఉదయ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేతకానీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-జన్నారం

నేతకానీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి సెక్రటేరియట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పలు కార్పొరేషన్‌లలో భాగంగా నేతకాని సమాజాన్ని గుర్తించకుండా, వారిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకుండా విస్మరించిందన్నారు. నేతకాని సమాజాన్ని గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనన్నారు. చట్టసభల్లో అవకాశం కల్పించకుండా అనగదొక్కిందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కళాని నరసయ్య, అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, లీగల్ సెల్ అడ్వైజర్ రత్నం రాజేష్ నేత, కామెర ప్రకాష్, దూత శేషగిరి, విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గం వినోద్ నేత, జాడి దేవేంద్ర, వరప్రసాద్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుర్గం రవీందర్ నేత పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

నవతెలంగాణ-తలమడుగు

లింగి గ్రామ కేజీబీవీ పదవ తరగతి విద్యార్థులకు పిఆర్‌టియు తెలంగాణ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్ష సంబంధించిన సామాగ్రి అందజేశారు. బాలికల విద్యా ప్రాముఖ్యతపై వివరిస్తూ పిల్లలందరూ 10 జిపితో పాస్ కావాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడే రూపావత్, నర్రా నవీన్ యాదవ్ కోరారు. కార్యక్రమంలో వేణు, మేకల రవికాంత్, కేజీబీవీ సిబ్బంది సంధ్య, శ్వేత, గీత, రేవతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వెడ్మ బొజ్జు పటేల్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-ఉట్నూర్

మహా నినాదం పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను శుక్రవారం ఉట్నూర్ సాహితీ వేదిక అధ్యక్షులు కవన కోకిల జాదవ్ బంకట్ లాల్ ఆహ్వానించారు. పుస్తక రచయిత మురళీ జాదవ్, బంకట్ లాల్ మాట్లాడుతూ ఆదివారం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన పాఠశాలలో చదివి కవిగా ఎదగడం చాలా సంతోషంగా ఉందన్నారు.

అందరూ ఆహ్వానితులే...

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసే పుస్తకావిష్కరణ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీపీ పంద్ర జైవంత్ రావ్, ప్రముఖ కవులు సామల రాజ వర్ధన్, ఉదారి నారాయణ, గోపగాని రవీందర్, మెస్రం మనోహర్, చిందం ఆశన్నలు హాజరుకానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉసావె ప్రధాన కార్యదర్శి ముంజం జ్ఞానేశ్వర్, ప్రచార కార్యదర్శి ఆత్రం మోతీరాం, కోశాధికారి జాదవ్ ఇందల్ సింగ్, బంజారాలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండల కేంద్రంతో పాటు వడ్యాల సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతు పనులు జరుగుతున్న దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు లక్ష్మణచాంద, తిర్పెల్లి, చామన్‌పల్లి, పొట్టపల్లి (డబ్ల్యూ), వడ్యాల, కనకపూర్, రాచపూర్ గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ మహేష్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

తీరిన కరెంట్ స్తంభం సమస్య



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పట్టణంలోని 5వ వార్డు టవర్స్ కాలనీలో కొన్ని సంవత్సరాలుగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంభాన్ని ఆ వార్డు కౌన్సిలర్ పరీమి లత సురేష్ ఆధ్వర్యంలో సమస్యను పరిష్కరించారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు వార్డు కౌన్సిలర్ విద్యుత్ శాఖాధికారులతో మాట్లాడి కొత్త స్థంభాన్ని ఏర్పాటు చేయించారు. ఏండ్ల నుంచి పరిష్కారం కాని సమస్యను పరిష్కరించడంతో కాలనీవాసులు కౌన్సిలర్‌ను అభినంధించారు.

గిరిజన క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



నవతెలంగాణ-ఉట్నూర్

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ఆధ్వర్యంలో గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన గిరిజన క్యాంటీన్‌ను శుక్రవారం మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్థానిక గిరిజన భవన్‌లో గిరిజన క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్లేట్ మీల్స్ రూ.5, మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు ఉంటుందని అన్నారు. క్యాంటీన్ ఏర్పాటు చేయడం వలన నలుగురు కొలాం గిరిజనులకు ఉపాధి లభించిందని ఆన్నారు. శాశ్వత షెడ్డు కొరకు టెండర్ ఖరారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, ఎస్పీ గౌస్ ఆలం అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం...

పట్టణంలోని కేబీ కాంప్లెక్స్‌లోని పీఎమ్మార్సీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశాన్ని మంత్రి సీతక్క నిర్వహించారు. నూతనంగా వచ్చిన కలెక్టర్, ఎస్పీలకు స్వాగతం పలికారు. ఆదిలాబాద్ జిల్లా అంటే వెనుకబడిన జిల్లా అని మన అందరికీ తెలుసు అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను తమ దృష్టిలో పెట్టుకొని, ఎలాంటి కష్టాలు రాకుండా ప్రజలకు న్యాయం చేసే దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటీడీఏ పీఓ కుష్బు గుప్తా, నాలుగు జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-నిర్మల్

రానున్న పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ రానుందని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల కోడ్ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పలు ఎన్నికల అంశాలపై చర్చించారు. ధరణి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వాహనాలు సీజ్ చేసి, వారిపై కేసులు పెట్టి, జరిమానాలు విధించాలన్నారు. సమావేశంలో నిర్మల్, బైంసా ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి పాటుపడాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ మండలాభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ గండ్రత్ రమేష్ అన్నారు. శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీఓ సమావేశ మందిరంలో నిర్వహించారు. శాఖల వారీగా ప్రగతి నివేదికలను అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా పాలనలో 200లలోపు విద్యుత్ యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న చాలా మంది వినియోగదారులకు జీరో బిల్లు రావడం లేదన్నారు. అధికారుల తప్పిదంతో వినియోగదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కొన్ని గ్రామాల్లో ఇండ్లపై నుంచి హైటెన్షన్ విద్యుత్ తీగలు వెళుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. వాటిని తొలగించాలని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రమాదాలు జరిగే ముందు వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ చట్టం కింద గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణాల్లో కాంట్రాక్టర్‌లు నాణ్యత పాటించడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌లు పనుల్లో నాణ్యత పాటించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. వేసవి ప్రారంభమైనందున నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కొంత మంది పంచాయతీ కార్యదర్శుల వ్యవహార శైలి సక్రమంగా లేదని, ప్రజలు వారి దృష్టికి సమస్యను తీసుకెళ్తే అసభ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారు. అనంతరం యాపల్‌గూడ పంచాయతీ కార్యదర్శిని ఉన్నతాధికారులకు సరెండర్ చేయాలని తీర్మాణం చేశారు. కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంపీపీ గండ్రత్ రమేష్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వాటిని సక్రమంగా ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఇక ముందు జరిగే సమావేశానికి అన్నీ శాఖల అధికారులు హజరయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు ఆరీఫ్, వైస్ ఎంపీపీ జంగు పటేల్, ఎంపీకో నాగేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీఓ వెంకటరాజు, ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

నవతెలంగాణ-కుభీర్

పదో తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పాఠశాల ప్రధానోధ్యాయులు లింగిశెట్టి లింగేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలో పార్డి(బి) ఎల్బీఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామపెద్దలు గజన్న, చంద్రకాంత్‌లు హజ్రై జ్యోతి ప్రజలన చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ పదో తరగతి పూర్తయిన తర్వాత ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అదే విధంగా పాఠశాలకు గ్రామస్తులు ఎన్నో సహాయ సహకారాలు అందించాలని అన్నారు. గత ఏడాది కంటే మంచి మార్కులు తీసుకురావాలని పాఠశాల పేరును నిలపెట్టేలా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సంస్కృతిక నృత్యాలు చేసి పలువురిని అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉపాధ్యాయులు ఉన్నారు.

మూడోసారి మోడీని ప్రధాని చేద్దాం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ అధిష్టానం తనపై నమ్మకంతో తనకు ఎంపీ టికెట్ ఇచ్చినందుకు మోడీకి తాను ఎంతగానో రుణపడి ఉంటానని పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోడం నగేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ గార్డెన్‌లో స్వాగత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మనమంతా సమిష్టిగా ఐకమత్యంగా పనిచేసి పార్లమెంట్ సీట్లు గెలుచుకుని నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిని చేద్దామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టాలన్న నరేంద్ర మోడీ కోరికను మనమందరం నెరవేరుద్దామని అన్నారు. గత ఎన్నికల్లో ఏవిధంగానైతే కంకణం కట్టుకొని నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించారో, పార్లమెంటు నియోజకవర్గంలో కూడా అదే ఐకమత్యంతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని ఉమ్మడి జిల్లా నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల బరిలో ఆదివాసీ ముద్దుబిడ్డ గోడం నగేష్‌ను నియమిస్తూ తీసుకున్న పార్టీ అధిష్టానం నిర్ణయానికి తామంతా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, నాయకులు అశోక్, నగేష్, విజయ్, మయూర్ చంద్ర, చిలుకూరు జ్యోతిరెడ్డి, ధోని జ్యోతి, దయాకర్, రాజేష్, రాందాస్, సుభాష్, సంతోష్ ఉన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-ముధోల్

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ప్రజా ట్రస్ట్ చైర్మెన్ మోహన్ రావు పటేల్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలో ప్రభుత్వం, ప్రయివేటు పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు మోహన్‌రావు పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పదో తరగతి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్, నాయకులు సంగోల్ల పోతన్న, జీవన్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధిస్తాం



నవతెలంగాణ-నిర్మల్

పదో తరగతి పరీక్షలను కష్టపడి చదివి ఉత్తమ ఫలతాలు సాధిస్తామని చిట్యాల్ ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు, పాఠశాలలో తమ అనుభవాలను పంచుకొని, భవిష్యత్తులో తాము కష్టపడి చదివి పది జీపీఏ సాధించి, ఇంకా ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధిస్తామని తెలియజేశారు. ఈ మేరకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు గజపల్లి నర్సయ్య, లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, కుమార్, పోతన్న, వహీద్, రాజేశ్వరీ, దీవెన విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలో ఈనెల 16న శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తిరుపతిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీఎస్‌నగర్‌లోని 33/11 కెవీ ఉపకేంద్రం మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాంపూర్, పొచ్చెర, దిమ్మ జందాపూర్, భీంసరి గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.